జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 05-5-2025
పేజీలు : 3

# రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- జిల్లాలో సాగునీరు ఇబ్బందులు దూరం చేసేందుకే పనులు
- ధాన్యం కొనుగోళ్లు, తూకం తదితర అంశాలపై అన్నదాతలు ఆలోచన చేయాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల

కొనరావుపేట:మే.4(ప్రజాజ్యోతి): రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వార నీటిని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు.అనంతరం సభలో విప్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుడి కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు.మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజీ లైన్ లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని విప్ వివరించారు.

మిగతా 3లో...



# సుస్థిర సాగు విధానానికి శ్రీకారం..

- నేటి నుంచి జూన్ 13 వరకు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'
- వానాకాలం సీజన్‌పై సలహాలు, సూచనలు
- జిల్లాలో 46 గ్రామాల్లో అవగాహన సదస్సులు

సిరిసిల్ల : రైతులను నష్టాల నుంచి గట్టేక్కించేలా సుస్థిర వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచడంతో పాటు శాస్త్రీయత వైపు చైతన్యవంతం చేసే దిశగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 46 గ్రామాల్లో రైతుల వద్దకే శాస్త్రవేత్తలు వెళ్లి పంటల సాగుపై సలహాలు, సూచనలు అందించనున్నారు. శాస్త్రవేత్తలతో పాటు వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, ఎంఈవోలు, రైతుల వద్దకు వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. తక్కువ పెట్టుబడితో దిగుబడులు ఎక్కువగా సాధించే పద్ధతులపై శాస్త్రీయ సూచనలు అందిస్తారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న వాతావరణ పరిస్థితులు, నీటి కొరత, భూమిలోని సారం తగ్గడం వంటి ప్రధాన సమస్యలకు పరిష్కార మార్గాలు చూపనున్నారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో వేసే వరి, పత్తి, ఇతర పంటలతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలపై కూడా దృష్టి సారించనున్నారు. ఉద్యానవన పంటలు, కూరగాయల సాగుపై అవగాహన కల్పిస్తారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో 2.40 లక్షల ఎకరాల వరకు వివిధ పంటలు సాగు చేయనున్నారు. వరి 1.80 లక్షల ఎకరాల వరకు వరి, 50 వేల ఎకరాల వరకు పత్తి ప్రధానంగా సాగు చేయనున్నారు.

మిగతా 3లో...

# నీట్ పరీక్ష ప్రశాంతం

- పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాం
- 2914 మంది విద్యార్థుల హాజరు
- 61 మంది విద్యార్థులు గైర్హాజర్
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టం-నీట్ పరీక్ష కేంద్రాల సందర్శన

2 లో..



## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం



2 లో..

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్ టౌన్,మే 04,(ప్రజాజ్యోతి):కరీంనగర్ లోని విద్యాధరి హైస్కూల్లో 1999-2000 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు.పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ వారి క్షేమ సంగతులు పంచుకున్నారు.ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని తీర్మానం చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## ఫోటోగ్రాఫర్ బాధిత కుటుంబానికి.. కుటుంబ భరోసా చెక్కు అందజేత



ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), మే 4:గుండెపోటుతో కొద్ది రోజుల క్రితం మరణించిన ఫోటో గ్రాఫర్ పల్లికొండ నాగరాజు కుటుంబానికి ఫోటో గ్రాఫర్ రాష్ట్ర అసోసియేషన్, స్థానిక అసోసియేషన్ సభ్యులు లక్షా 80 వేల రూపాయల చెక్కును అందించారు. ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన ఫోటోగ్రాఫర్ పల్లికొండ నాగరాజు కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబానికి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా ఒక లక్ష 60 వేలు, రామగుండం,ఎన్టిపిసి, అంతర్గాం, ఎఫ్సిఐ అసోసియేషన్ 20వేల రూపాయలు మొత్తము ఒక లక్ష 80 వేల రూపాయల చెక్కును రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఆదేశాల మేరకు జిల్లా ప్రెసిడెంట్ పోగుల విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ అల్లం సతీష్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , రామగుండం, అంతర్గం, ఎఫ్సిఐ అసోసియేషన్ ప్రెసిడెంట్ అర్షణపల్లి రాజు స్థానిక ఫోటోగ్రాఫర్స్ తో కలిసి కుటుంబ భరోసా చెక్కును పల్లికొండ నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ గొల్లపల్లి రామలింగం, రాజు, రవి, శ్రీను, మెండే శంకర్, వేణు, శంకర్, రిపోర్టర్ కంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 45వ సారి రక్తదానం



చొప్పదండి, మే 4(ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ గౌడ్ 45 వ సారి రక్తదానం చేశారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డెలివరీ నిమిత్తం అత్యవసర సమయంలో ఓ మహిళకి తన రక్తాన్ని (ఓ పాజిటివ్) 45వ సారి దానం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గొల్లపల్లి నరేష్ పాల్గొని సుధాకర్ గౌడ్ ను అభినందించారు. గత 24 సంవత్సరాలుగా అత్యవసర సమయంలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడుతున్నందుకు అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు, వివిధ శుభకార్యాల్లో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



ముత్తారం మే, 04 (ప్రజా జ్యోతి): మండలంలో ఆదివారం రోజు పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మచ్చుపేట గ్రామంలో తోంబురపు కొమురయ్య. పుత్రిక అంజలి- శ్రీనివాస్, వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన నీలం కీర్తి, వంశీకృష్ణ పుత్రిక మన్విత కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మచ్చుపేట గ్రామానికి చెందిన మాదాసి నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవీందర్రావు, మాజీ పి ఏస్సీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి ఒడ్నాల రాజు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష ప్రశాంతం

- పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాం - 2914 మంది విద్యార్థుల హాజరు-61 మంది విద్యార్థులు గైర్హాజర్
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టం-నీట్ పరీక్ష కేంద్రాల సందర్శన



కరీంనగర్ బ్యూరో ,మే 04, ,(ప్రజాజ్యోతి): జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం గా నిర్వహించామని, ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ బైపాస్ రోడ్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ, ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో నీటి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు ఆయా చోట్ల ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.. ఏర్పాట్లు పకడ్బందీగా చేశారా.. ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా... పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారా... అని అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు సేకరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ చేపట్టిన ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గదుల్లోకి వెళ్లి పరీక్ష తీరు.. వసతుల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షకు ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 2975 మందికి 2914 మంది నీట్ పరీక్షకు హాజరయ్యారని, 61 మంది విద్యార్థులు హాజరు కాలేదని పేర్కొన్నారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఈ మేరకు పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష జరిగిందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. కలెక్టర్ వెంట నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, తహసిల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలన** ..అదేవిధంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ నీట్ పరీక్ష కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా వసతుల కల్పన.. విద్యార్థుల హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అన్ని వివరాలను తెలుసుకున్నారు. పోలీసుల భద్రత..విద్యార్థుల బయోమెట్రిక్, తనిఖీలు.. వివిధ అంశాలను కనుక్కున్నారు. ఎక్కడా ఏలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా సాగిందని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు..

## గద్దర్ అన్న ఐకాన్ అవార్డ్ ను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల అందుకున్న కుమారస్వామి

**కుమారస్వామిని అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముత్యాల మల్లేష్ యాదవ్.**



సైదాపూర్ మే 04(ప్రజా జ్యోతి): సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో గద్దర్ అన్న ఐకాన్ అవార్డ్స్ 2025లో భాగంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా సైదాపూర్ మండలంలోని పెరకపల్లి గ్రామానికి చెందిన లక్కరసు కుమారస్వామి అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ వారిని శాలువాలు సన్మానించి,ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకొని మండలానికి మరింత గొప్ప పేరు తీసుకురావాలని అభినందించారు.

## ధన్వంతరి దేవాలయాన్ని సందర్శించిన విద్యారణ్య నరసింహ భారతి స్వామి



జగిత్యాల్ టౌన్,మే 4,(ప్రజాజ్యోతి): ఆదివారం రోజున జగిత్యాల పట్టణంలోని సూర్యనారాయణ ధనలక్ష్మి సహిత ధన్వంతరి దేవాలయం కు అలాగే ప్రధాన పూజారి శ్రీమాన్ చిలక ముక్కు రాజు నివాసానికి విచ్చేసిన జగద్గురు శంకర దత్తాత్రేయ మహాసంస్థానం శ్రీ శృంగేరి విరూపాక్ష మఠం శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య నరసింహ భారతి మహాస్వామి,భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుక ముక్కు రాజుఆచార్య,చిలుక ముక్కువిష్ణుఆచార్య, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచివెళ్ళిపోవాలి

**అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 4:**
భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరాస్తాలో పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని భారతదేశం ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులను కోరింది.భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడా రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్ రాజాం మహంత కృష్ణ కలవల శ్రీనివాస్ రెడ్డి ఎర్రోళ్ల శ్రీకాంత్ పడాల శ్రీధర్ గుడ్ల సతీష్ పడాల శ్రీను మామిడి ఉమేష్ బొడ్డుపల్లి అంజి మోడీ సతీష్ వేణు మధుకర్ అంజి శివ సాయి సురేందర్ మహేష్ కుమార్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుస్థిర సాగు విధానానికి శ్రీకారం..

**(మొదటిపేజీ తరువాయి)**

నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుతారు. సాంకేతికత ఆధారంగా రైతుల అభివృద్ధికి రైతుల ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమం దోహదపడుతుందని భావిస్తున్నారు. గ్రామాల్లో నాణ్యమైన విత్తనాల తయారీకి ప్రణాళికలు సిద్ధం చేశారు. వీరికి శాస్త్రీయంగా శిక్షణ కూడా అందించనున్నారు. విత్తన ఎంపికలపై అవగాహన కల్పించనున్నారు. రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నేపథ్యంలో ఈనెల 5 నుంచి జూన్ 13వ తేది వరకు జిల్లాలో రైతు వేదికలు, గ్రామపంచాయతీల వద్ద రైతులతో సమావేశాలను నిర్వహిస్తారు. అవగాహన కార్యక్రమాలు చేపడుతారు. జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు ఉండగా, 46 గ్రామాలను ఎంపిక చేశారు. అందులో వేములవాడ రూరల్ మండలంలో వట్టెంల, హన్మాజిపేట, చెక్కపల్లి, మర్రిపల్లి, బోయినపల్లి మండలంలో బోయినపల్లి, విలాసాగర్, మాన్వాడ, తడగొండ, ఇల్లంతకుంట మండలంలో పొత్తూర్, గాలిపల్లి, రేపాక, పెద్దలింగాపూర్, ముస్కానిపేట, వల్లంపట్ల, రుద్రంగి మండలంలో రుద్రంగి, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో చంద్రంపేట, చిన్నబోనాల, చందుర్తి మండలంలో మర్రిగడ్డ, సనుగుల చందుర్తి, మూడపల్లి, ఎల్లారెడ్డిపేట మండలంలో వెంకటాపూర్, బొప్పాపూర్, గొల్లపల్లె, కోనరావుపేట మండలం నిజామాబాద్, కోనరావుపేట, మామిడిపల్లి, సుద్దాల, గంభీరావుపేట మండలంలో మల్లా రెడ్డిపేట, లింగన్నపేట, గంభీరావుపేట, నర్మాల, గోరంటాల, తంగళ్లపల్లి మండలంలో తంగళ్లపల్లి, తాడూర్, కస్బేకట్కూర్, దేశాయిపల్లి, బద్దెనపల్లి, జిల్లెల్ల, గ్రామాల్లో శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

# రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- జిల్లాలో సాగునీరు ఇబ్బందులు దూరం చేసేందుకే పనులు
- ధాన్యం కొనుగోళ్లు, తూకం తదితర అంశాలపై అన్నదాతలు ఆలోచన చేయాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల



**కొనరావుపేట:మే.4(ప్రజాజ్యోతి)ః**
రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వార నీటిని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు.అనంతరం సభలో విప్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుడి కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు.మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజీ లైన్ లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని విప్ వివరించారు.దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత చేవెళ్ల అంబేద్కర్ సుజల స్రవంతి పేరిట మన ప్రాంతానికి సాగునీరు తీసుకురావడానికి నర్మాలలో ఎగువ మానేరు వరకు సాగునీరు తీసుకపోయే క్రమంలో ఎల్ఎండి కరీంనగర్, మిడ్ మానేరు నిర్మాణం చేసుకొని వరద కాలువను తవ్వుకొని, ఎస్సారెస్పీ ద్వారా మిడ్ మానేరు నింపుకొని అక్కడినుండి పంపు చేసుకుని మల్కపేట, ఎగువ మానేరు కు నింపుకోవడానికి 2008లో రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు అలాగే.2003లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సందర్భంలో రోజు నర్మాలలో నిద్ర చేసిన రోజు వేములవాడ సిరిసిల్ల ప్రాంతం నుండి వేలాదిమంది వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. 2009లో సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ మినిస్టర్ గా ఉన్నప్పుడు శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు.ఆరోజు ఈ ప్రాజెక్టుకు ప్రాణహిత చేవెళ్ల అంబేద్కర్ సుజల స్రవంతి అనే పేరు ఉండేది తదుపరి పేరు మార్చి కాలేశ్వరం ప్యాకేజీ 9గా పెరు మార్చారని తెలిపారు.పదేళ్లుగా పడావు పడ్డ కాలువ పనులను పూర్తి చేసి అందులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని తెలిపారు.రైతులకు సాగునీరు అందించిన లక్ష్యంతో మంత్రులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట వరకు రైతాంగానికి నీటిని విడుదల చేయడం జరిగిందని వివరించారు.ఆరోజు మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, అల్మాస్పూర్ రాజన్నపేట దేవుని గుడి తండా, గొల్లపల్లి బాకృం పల్లి తిమ్మాపూర్ వరకు నీటిని విడుదల చేయడం జరిగిందని చెప్పారు. సుమారు 5000 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయడం జరిగిందని విప్ గుర్తు చేశారు .ఎక్కడ ఇబ్బంది ఉన్నా దాన్ని తీర్చే బాధ్యత తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.రైట్ మెన్ కెనాల్ ద్వారా సిరిసిల్ల వేములవాడ కొనరావుపేట మండలాల్లోని గ్రామాలకు 25694 ఎకరాల ఆయకట్టు కు నీరు అందుతుందనీ అన్నారు.భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసి కాలువ పనులు ప్రారంభం చెసి నీటిని విడుదల చేశామని తెలిపారు.ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకు 70 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని మరో 70 ఎకరాలు భూసేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని విప్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధనిక పేద తేడా లేకుండా మేనిఫెస్టో లో చెప్పకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మల్కపేట రామాలయం వరకు 90 లక్షలతో సీసీ రోడు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని విప్ తెలిపారు.ధాన్యం కొనుగోలు పై ఆందోళన చేసిన వారు తెలుసుకోవాలి.ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలు పై ఆందోళనలు చేశారని, వారు ఒక విషయం తెలుసుకోవాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగి మే 01 నాటికి 2021-22 లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని,2022-23 లో 9 వేల 424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24 లో 67 వేల 520 మెట్రిప్ టన్నులు, ఈ సీజన్లో ఈ ఏడాది నిన్నటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఒక రైతుతో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు.తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేసి సంచికి 44 కిలోలు జోకీ రైతులను నిలువునా ముంచారని విమర్శించారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకున్నా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని గోదాములు పెట్టి వడ్లను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు.ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రంమహిళ తల్లులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో 600 కొట్లు బ్యాంకు లింకేజి చేయడం జరిగిందన్నారు..కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.ఇప్పటికే 30 లక్షలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించేందుకే భూ భారతి చట్టం అమలు చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ఈ ఈ కిషోర్, డీఈలు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్ నీటిపారుదల శాఖ అధికారులు, డి ఆర్ డి ఓ శేషాద్రి కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.




## మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**వేములవాడ టౌన్, మే 4:** ప్రజలకు మెరుగైన కనీస సౌకర్యాలు, వైసద్యం అందించడమే ప్రభు త్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో రూ. 1.43 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి ఆదివారం కలెక్టర్ సందీప్కుమార్తో కలిసి ఆయన శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శాత్రాజు పల్లి గ్రామం చైతన్యవంతమైందని అన్నారు. ఎంతో మం ది ప్రభుత్వ ఉద్యోగులను అందించిన చరిత్ర గ్రామానికి ఉందని గుర్తు చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసుకుంటుపోతున్నామని స్పష్టం చేశారు.